## పెద్ది సుదర్శన్‌రెడ్డికి ఆర్‌పీఐ పూర్తి మద్దతు


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సాంబయ్య

చెన్నారావుపేట, నవంబర్ 11: నర్సంపేట బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డికి రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఆర్‌పీఐ) పూర్తి మద్దతు తెలుపుతున్నామని, ఆయన గెలుపు కోసం ఆర్‌పీఐ ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన ప్రచారం చేస్తామని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జన్ను సాంబయ్య తెలిపారు. శనివారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే పెద్ది నర్సంపేట నియోజకవర్గంలో మునుపెన్నడూ లేనివిధంగా తొమ్మిదిన్నర ఏండ్లుగా విద్య, వైద్య తదితర రంగాల్లో అభివృద్ధి చేశారని తెలిపారు. నిత్యం అందుబాటులో ఉంటూ పేదలకు అండగా నిలిచారని, పెద్దిని అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు రఫీ, సర్పంచ్ కుండె మల్లయ్య, వార్డు మెంబర్ సతీశ్, రమేశ్ పాల్గొన్నారు.

## మార్కెట్‌కు దీపావళి సెలవులు

నర్సంపేట, నవంబర్ 11: నర్సంపేట వ్యవసాయ మార్కెట్‌కు మూడు రోజులు సెలవులు ప్రకటించినట్లు సెక్రటరీ ప్రసాదరావు తెలిపారు. ఈనెల 12న నరక చతుర్దశి, 13న అమావాస్య, 14న మంగళవారం వారాంతపు సెలవు సందర్భంగా సెలవులు ప్రకటించినట్లు పేర్కొన్నారు. ఈ విషయాన్ని రైతులు, కార్మికులు, అడ్తిదారులు గమనించాలని, ఈ మూడు రోజులు మార్కెట్‌కు రైతులు పంట ఉత్పత్తులను తరలించొద్దని కోరారు. తిరిగి మార్కెట్ ఈనెల 15న తెరుస్తామని తెలిపారు.

## ప్రజా ఆశీర్వాద సభను జయప్రదం చేయాలి


కార్యకర్తలతో మాట్లాడుతున్న బుర్రి తిరుపతి

చెన్నారావుపేట, నవంబర్ 11: నర్సంపేటలో ఈనెల 13న సీఎం కేసీఆర్ హాజరు కానున్న ప్రజా ఆశీర్వాద సభను జయప్రదం చేయాలని మండలంలోని లింగాపురం ఎన్నికల ఇంచార్జి బుర్రి తిరుపతి పిలుపునిచ్చారు. శనివారం లింగాపురంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరుగనున్న ప్రజా ఆశీర్వాద సభకు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, క్లస్టర్ బాధ్యులు, ఎన్నికల ఇన్‌చార్జిలు భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఎంపీటీసీ పసునూటి రమేశ్, పార్టీ గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## 25లీటర్ల గుడుంబా, రెండు బైక్‌లు స్వాధీనం

నర్సంపేట రూరల్, నవంబర్11: మండలంలోని దాసరిపల్లి శివారు సీతారాంతండాకు చెందిన వాంకుడోత్ వీరన్న బైక్‌పై శనివారం గుడుంబాను తరలిస్తుండగా ఎక్సైజ్ పోలీసులు తనిఖీ చేసి పట్టుకున్నారు. తనిఖీల్లో రెండు బైక్‌లు, 25లీటర్ల గుడుంబాను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ నరేశ్‌రెడ్డి, ఎస్సై రాజేశ్వరి తెలిపారు. కానిస్టేబుల్స్ సదానందం, లింగేశ్వర్, సురేందర్, రామ్మూర్తి, శ్రీను ఉన్నారు.

## ప్రయాణికుడు పోగొట్టుకున్న నగదు అందజేత

నర్సంపేట, నవంబర్ 11: ప్రయాణికుడు పోగొట్టుకున్న నగదును డ్రైవర్, కండక్టర్ అందించారు. ఆర్టీసీ నర్సంపేట డిపోకు చెందిన పల్లె వెలుగు బస్సు నర్సంపేట – ఓటాయికి నడిపించగా సాదిరెడ్డిపల్లికి చెందిన సమ్మయ్య సీట్లో పర్సు మరిచిపోయి దిగాడు. గమనించిన కండక్టర్‌గా యాకస్వామి పర్సును సెక్యూరిటీ కానిస్టేబుల్ దేవేందర్‌కు అప్పగించగా అతడిని పిలిపించారు. డ్రైవర్ రెడ్యాతో కలిసి కండక్టర్ సమ్మయ్యకు పర్సును అందించారు. అందులో రూ.5వేల నగదు, విలువైన డాక్యుమెంట్లు, ఏటీఎం, ఆధార్‌కార్డు ఉన్నాయి.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

నర్సంపేట రూరల్, నవంబర్ 11: మండలంలోని నాగుర్లపల్లిలో బాధిత కుటుంబానికి బీఆర్‌ఎస్ నాయకులు బియ్యం అందజేశారు. గ్రామానికి చెందిన తనుగుల చిన్న బక్కయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. శనివారం మృతుడి కుటుంబాన్ని బీఆర్‌ఎస్ గ్రామ నాయకులు పరామర్శించారు. బాధిత కుటుంబానికి 50కిలోల బియ్యం అందజేశారు. మాజీ సర్పంచ్ గంగాడి తిరుపతిరెడ్డి, పార్టీ గ్రామ అధ్యక్షుడు పెరుమాండ్ల చిన్న కట్టస్వామి, నాయకులు మచ్చిక నర్సయ్యగౌడ్, రవితేజ, రమేశ్, రాజు, వెంకన్న, చందర్ ఉన్నారు.


నర్సంపేట: పదో వార్డులో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్


నెక్కొండ: అలంకానిపేటలో బీఆర్‌ఎస్ ఇంటింటా ప్రచారంలో సర్పంచ్ మాదాసు అనంతలక్ష్మి రవి


ఖానాపురం: మనుబోతులగడ్డలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

# మోసం చేసేందుకు కాంగ్రెస్ కుట్ర

- నర్సంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజిని, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణ
- ఎమ్మెల్యే అభ్యర్థి 'పెద్ది' విస్తృత ప్రచారం

నర్సంపేట, నవంబర్ 11: కాంగ్రెస్ పార్టీని నమ్మితే ప్రజలు గోసపడతారని నర్సంపేట మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజినీ కిషన్, బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, క్లస్టర్ ఇన్‌చార్జి నల్లా మనోహర్ రెడ్డి అన్నారు. కారుగుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ శనివారం నర్సంపేట పట్టణంలో కౌన్సిలర్లు, బీఆర్‌ఎస్ శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం ప్రజలను మోసం చేసేందుకు ప్రయత్నిస్తోందన్నారు. ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను ఆకర్షించాలని చూస్తోందని, గెలిచిన తర్వాత వాటిని అమలు చేయదన్నారు. కాంగ్రెస్ నాయకులు వ్యవసాయానికి మూడు గంటల ఉచిత కరెంట్ చాలని అంటున్నారని, సీఎం కేసీఆర్ 24 గంటలు ఉచితంగా కరెంట్ ఇస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ వస్తే అంధకారం నెలకొంటుందని తెలిపారు. నాయకులు గిరగాని సాంబయ్యగౌడ్, తాళ్లపెల్లి కుమారస్వామిగౌడ్, తాళ్లపెల్లి చంద్రమౌళిగౌడ్, కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్, ఆరెపెల్లి బాబు, వల్లాల జనార్దన్, శీలం రాజు, గుగులోత్ గణేశ్, చల్లా నారాయణ, పస్తం ఆకాశ్ పాల్గొన్నారు.


నర్సంపేట: 21వ వార్డులో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు, మున్సిపల్ చైర్‌పర్సన్, క్లస్టర్ ఇన్‌చార్జిలు

### అలంకానిపేటలో..

నెక్కొండ: మండలంలోని అలంకానిపేటలో శనివారం బీఆర్‌ఎస్ నాయకుడు సర్పంచ్ మాదాసు అనంతలక్ష్మిరవి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, జరిగిన అభివృద్ధిని చూసి ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు కర్నూరావు శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు మాదాసు యాకయ్య, పార్టీ అధ్యక్షుడు చీకటి శ్రీనివాస్, ఉప సర్పంచ్ గుంటుక నర్సయ్య పాల్గొన్నారు.

### మనుబోతులగడ్డలో..

ఖానాపురం: పెద్ది గెలుపును కోరుతూ మండలంలోని మనుబోతులగడ్డలో బీఆర్‌ఎస్ శ్రేణులు శనివారం ఇంటింటా ప్రచారం నిర్వహించాయి. సొసైటీ డైరెక్టర్ ఆబోతు అశోక్ మాట్లాడుతూ నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు యథావిధిగా కొనసాగాలంటే పెద్దిని మరోసారి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలన్నారు. పాకాల పంటకాలువలకు శాశ్వత మరమ్మతులు కావాలంటే పెద్దితోనే సాధ్యమన్నారు.

### గ్రామాల్లో ఉత్సాహంగా..

నర్సంపేట రూరల్: బీఆర్‌ఎస్ ప్రచారం ఉత్సాహంగా కొనసాగుతోంది. శనివారం ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు ఓటర్లను కోరారు. గురిజాలలో సర్పంచ్ గొడిశాల మమత సదానందంగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ ఆకుల రమేశ్‌గౌడ్, ఎంపీటీసీ బండారి శ్రీలత రమేశ్, ఉప సర్పంచ్ మంచిక హరీశ్, బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు అల్లి రవి, క్లస్టర్ ఇన్‌చార్జి మోటూరి రవి, పార్టీ గ్రామ అధ్యక్షుడు చిన్నపల్లి నర్సింగం, పత్రి కుమారస్వామి, అన్న కోమల రాజమల్లు, రాజ్‌కుమార్, రాజు ఉన్నారు. పట్టణంలోని ద్వారకపేట 6వ వార్డులో కౌన్సిలర్ రామసహాయం శ్రీదేవీ సుధాకర్‌రెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి రాయిడి రవీందర్‌రెడ్డి, ఆకులతండాలో మాజీ సర్పంచ్ భూక్యా కిషన్, శంకర్‌లింగం, రమేశ్, సురేశ్ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మహేశ్వరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మండల యూత్ కన్వీనర్ పిన్నింటి దేవేందర్‌రెడ్డి మాట్లాడారు. ఎమ్మెల్యే పెద్ది గెలుపు కోసం కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేయాలన్నారు. నాయకులు చేరాల గోవర్దన్, మోతె పద్మనాభరెడ్డి, మచ్చిక రాజు, ఐలయ్య ఉన్నారు.


నర్సంపేట రూరల్: ఆకులతండాలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు


నర్సంపేట రూరల్ : గురిజాలలో ఇంటింటా ప్రచారంలో పీఏసీఎస్ చైర్మన్ ఆకుల రమేశ్‌గౌడ్


నర్సంపేట రూరల్: నర్సంపేట 6వ వార్డులో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ శ్రీదేవి, కార్యకర్తలు

# వాహనాలను వీడియో చిత్రీకరించాలి

నర్సంపేట/నర్సంపేట రూరల్/నెక్కొండ, నవంబర్ 11: ఎన్నికల్లో అభ్యర్థులు ఉపయోగిస్తున్న ప్రతి వాహనాన్ని వీడియో చిత్రీకరించాలని సాధారణ వ్యయ పరిశీలకులు అమిత్ ప్రతాప్ సింగ్, షణ్ముగ రాజన్ అధికారులను ఆదేశించారు. శనివారం నర్సంపేట పట్టణంలో పోలింగ్ కేంద్రాలతోపాటు మండలంలోని మహేశ్వరం శివారు నర్సంపేట–వరంగల్ ప్రధాన రహదారిలోని చెక్‌పోస్టును వారు తనిఖీ చేశారు. ఆర్డీవో కార్యాలయంలో అధికారులు, ఉద్యోగుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ వాహనాలను కూడా తనిఖీ చేయాలని, తనిఖీలను వీడియో చిత్రీకరించాలన్నారు. ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని, ప్రశాంతంగా నిర్వహించేందుకు అధికారులు శ్రద్ధతో పనులు చేయాలన్నారు. తనిఖీ సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు సృష్టించొద్దన్నారు. సహాయ రిటర్నింగ్ అధికారులు అభ్యర్థుల ఖర్చులను ఎప్పటికప్పుడు పరిశీలించాలని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి గతంలో ఎదురైన సమస్యలను పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికల ఖర్చుల నివేదికలను ఎప్పటికప్పుడు తెప్పించుకోవాలని తెలిపారు. చెక్‌పోస్టుల్లో అధికారులకు, పోలీసులకు పలు సూచనలు చేశారు. ఏసీపీ తిరుమల్, ఆర్డీవో కృష్ణవేణి, ఏఆర్వో విశ్వప్రసాద్, సీఐలు రవికుమార్, కిషన్, ఏఈఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.


నర్సంపేటలో పోలింగ్ స్టేషన్ పరిశీలిస్తున్న అబ్జర్వర్లు

### నెక్కొండ మండలంలో..

నెక్కొండ మండలం సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను ఎన్నికల అబ్జర్వర్ షణ్ముగ రాజన్ శనివారం పరిశీలించారు. రెడ్లవాడ, అప్పల్‌రావుపేట, అలంకానిపేట, చంద్రుగొండ పోలింగ్ స్టేషన్లను సందర్శించి తహసీల్దార్ రాజ్‌కుమార్, సీఐ హథీరామ్, ఎస్సై జానీపాషాకు పలు సూచనలు చేశారు. గతంలో ఈ గ్రామాల్లో ఎన్నికల సందర్భంగా ఎలాంటి గొడవలు జరిగాయి? బైండోవర్ చేసిన కేసులకు సంబంధించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. 144 సెక్షన్ అమలు, అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎలాంటి ముందస్తు చర్యలు తీసుకుంటున్నారని సీఐతో చర్చించారు. పోలింగ్ కేంద్రాల సందర్శనలో ఆర్ఐ నరేందర్ పాల్గొన్నారు.